


EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

4PM
www.suryaa.com
శనివారం
27 జులై 2024
పేజీలు: 02


## విజయ్ మాల్యాపై సెబీ నిషేధం

విదేశాల్లో తలదాచుకుంటున్న విజయ్ మాల్యాకు సెబీ మరో షాక్ ఇచ్చింది. భారత సెక్యూరిటీ మార్కెట్‌లో (స్టాక్స్, బాండ్స్ మొదలైనవి) ట్రేడింగ్ చేయకుండా మూడేళ్ల పాటు నిషేధం విధించింది. అక్రమంగా భారత మార్కెట్‌లోకి నిధులు మళ్లించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. 2006-2008 మధ్య మాల్యా ఈ అవకతవకలకు పాల్పడ్డారు. కాగా ఇలాంటి కేసులోనే 2018-2021 మధ్య కూడా సెబీ మాల్యాపై బ్యాన్ విధించింది.






## మధ్యాహ్నం నుంచి తొలి ఈవెంట్..

పారిస్ ఒలింపిక్స్‌లో భాగంగా మధ్యాహ్నం 2 గంటలకు తొలి స్పోర్ట్స్ ఈవెంట్ ఆరంభం కానుంది. ఆర్టిస్టిక్స్ జిమ్నాస్టిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బీచ్ వాలీబాల్, బాక్సింగ్, సైక్లింగ్ బోర్డ్, ఈక్వెస్ట్రియన్, ఫెన్సింగ్, సాకర్, హ్యాండ్‌బాల్, హాకీ, జుడో, షూటింగ్, స్కేట్‌బోర్డింగ్, టేబుల్ టెన్నిస్ వంటి ఈవెంట్లు తొలి రోజున షెడ్యూల్ అయ్యాయి.

## 58 ఏండ్ల వయసులో ఒలింపిక్స్ ఎంట్రీ

వయసు అనేది ఒక అంకె మాత్రమే అని మరోసారి చాటిచెబుతూ 58 ఏండ్ల వయసులో ఓ మహిళ ఒలింపిక్స్ బరిలో నిలిచింది. చిలీకి చెందిన టేబుల్ టెన్నిస్ ప్లేయర్ తనియా జెంగ్.. లేటు వయసులో ఈ క్రీడల్లో ఎంట్రీ ఇవ్వనుంది. చైనాలో పుట్టి టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణిగా ఎదిగిన ఆమె.. 1989లో దేశాన్ని వీడి దక్షిణ అమెరికా దేశమైన చిలీలో ఈ క్రీడను నేర్పించేందుకు వెళ్లింది. ఆట నుంచి చాలాకాలం క్రితమే వైదొలిగిన ఆమె.. కుటుంబ సభ్యుల అండతో మళ్లీ అంతర్జాతీయ స్థాయిలో రీఎంట్రీ ఇచ్చింది.





## నేడు ఇండియా vs శ్రీలంక

### రాత్రి 7 నుంచి సోనీ స్పోర్ట్స్ లో

సుదీర్ఘ నిరీక్షణ అనంతరం భారత్‌కు ఐసీసీ ట్రోఫీ అందించిన రోహిత్ శర్మ వారసుడిగా అనూహ్యంగా తెరపైకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్, రాహుల్ ద్రవిడ్ నుంచి హెడ్‌కోచ్ పగ్గాలు అందుకున్న గౌతం గంభీర్‌కు కెప్టెన్-కోచ్‌గా శ్రీలంక సిరీస్‌తో మొదటి పరీక్ష ఎదురుకానుంది. 'టార్గెట్-2026 టీ20 వరల్డ్ కప్' దిశగా భారత క్రికెట్ జట్టు తొలి అడుగు వేయనున్నది. మరోవైపు రోహిత్, కోహ్లీ, జడేజా వంటి దిగ్గజాలు ఈ ఫార్మాట్‌లో తప్పుకోవడంతో లంకతో జరుగబోయే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో సత్తా చాటి వారి స్థానాలను భర్తీ చేయడంతో పాటు జట్టులో చోటు సుస్థిరం చేసుకునేందుకు కొత్తతరం కుర్రాళ్లు సిద్ధమవుతున్నారు. పల్లెకెలె స్టేడియం వేదికగా శనివారం నుంచి మొదలుకాబోయే టీ20 సిరీస్‌లో ఈనెల 28, 30న మిగిలిన మ్యాచ్‌లు జరుగుతాయి.

**గంభీర్-సూర్య శకం**

రెండుసార్లు ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యుడైన గంభీర్ మార్గనిర్దేశకత్వంలో సూర్య అండ్ కో. పై ఒక అవగాహనకు వచ్చేందుకు గౌతీకి ఇది మంచి అవకాశం. రోహిత్, కోహ్లీ స్థానాలను భర్తీ చేసేందుకు గిల్, జైస్వాల్ వంటి కుర్రాళ్లకు ఇదే సువర్ణావకాశం. జడ్డూ స్థానాన్ని అక్షర్ పటేల్‌తో పూరించాలని జట్టు మేనేజ్‌మెంట్ భావిస్తోంది. హార్దిక్ పాండ్యాను కాదని రోహిత్ వారసుడిగా రేసులోకి వచ్చిన 'మిస్టర్ 360' ఆ బాధ్యతలను ఎలా నిర్వర్తిస్తాడనేది ఆసక్తికరం. సారథ్యం కోల్పోయినా జట్టుతో చేరిన పాండ్యా.. సూర్యతో ఎలా సమన్వయం చేసుకుంటాడో చూడాలి.

**భారత్ vs శ్రీలంక టీ20 2024 షెడ్యూల్**


నేడు: భారత్ vs శ్రీలంక 1వ టీ20 - 7:00 రాత్రి
రేపు: భారత్ vs శ్రీలంక 2వ టీ20 - 7:00 రాత్రి
జులై 30, మంగళవారం: భారత్ vs శ్రీలంక 3వ టీ20 - 7:00 రాత్రి

**ఇండియా vs శ్రీలంక టీ20 క్రికెట్ 2024 జట్లు**

**ఇండియా:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రింకూ సింగ్, రియాన్ పరాగ్, రిషబ్ పంత్), సంజు శాంసన్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, ఖలీల్ అహ్మద్, మహ్మద్ సిరాజ్.

**శ్రీలంక:** చరిత్ అసలంక (కెప్టెన్), దినేష్ చండిమాల్, అసిథిత ఫెర్నాండో, అవిష్క ఫెర్నాండో, బినుర ఫెర్నాండో, హసరంగా, మధుశంక, మెండిస్, కమిందు మెండిస్, నిస్సాంక, పతిరనా, షనక, మహీష్ తీక్షణ, వెల్లాగే, చమిందు విక్రమసింఘే.


## అట్టహాసంగా ఆరంభ వేడుకలు.. ప్రత్యేక ఆకర్షణగా ఇండియా!




పారిస్ ఒలింపిక్స్ 2024 ఆరంభ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. తొలిసారిగా స్టేడియంలో కాకుండా పారిస్ నగరంలోని సెన్ నదిపై ఆరంభ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళ్లు జిగేల్ మనే లైటింగ్స్, వాటర్ విన్యాసాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. టోర్నీలో పాల్గొనే ఆయా దేశాల అథ్లెట్లు పడవల్లో పరేడ్ నిర్వహించారు. గ్రీస్ దేశంతో ఆటగాళ్ల పడవ పరేడ్ ప్రారంభమైంది. ఫ్రెంచ్ అక్షరమాల ప్రకారం ఆయా దేశాలు పడవల్లో పరేడ్ నిర్వహించాయి. ఒలింపిక్స్ జన్మస్థలమైన గ్రీస్‌కు గౌరవార్థంగా పరేడ్‌లో ముందు అవకాశం ఇచ్చారు. రెండో స్థానంలో శరణార్థుల ఒలింపిక్ టీమ్ వచ్చింది. 84వ దేశంగా భారత్ పరేడ్ నిర్వహించింది. టేబుల్ టెన్నిస్ స్టార్ శరత్ కమల్, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఫ్లాగ్ బేరర్స్‌గా వ్యవహరించారు. అధికారులు, అథ్లెట్లు మొత్తం 78 మంది ఈ పరేడ్‌లో పాల్గొన్నారు. వీరంతా ఈ ఆరంభ వేడుకల కోసం రూపొందించిన ప్రత్యేకమైన సంప్రదాయ దుస్తులను ధరించారు. ప్రతీ ఒక్కరు మువ్వెన్నెల జెండాను చేత పట్టుకొని అభివాదం చేశారు. భారత సంస్కృతి ప్రతిబింబించేలా అథ్లెట్లు మహిళా అథ్లెట్లు చీరకట్టులో ఆకట్టుకున్నారు. పురుష అథ్లెట్లు షెర్వానీలో



మెరిసారు. ఈ ఆరంభ వేడుకలను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సెన్ నదీ వెంబడి భారీ సంఖ్యలో హాజరై ఆరంభ వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించారు. వర్షం పడినా.. ఆరంభ వేడుకలు ఆగలేదు. భారత్ నుంచి మొత్తం 117 మంది పారిస్ ఒలింపిక్స్ బరిలో నిలిచారు. 16 ఈవెంట్లలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. గత టోక్యో ఒలింపిక్స్‌లో సాధించిన ఏడు పతకాలు, 48వ స్థానం రికార్డును అధిగమించాలనే లక్ష్యంతో బరిలో నిలిచారు.







## వాటిని అస్సలు పట్టించుకోను

కీర్తి సురేశ్ కొంతకాలంగా ప్రేమలో ఉన్నదట. తన చిరకాల స్నేహితుడే తన ప్రియుడట. త్వరలోనే అతడ్ని కీర్తి పెళ్లాడబోతున్నదట. గత కొంతకాలంగా కోలీవుడ్ మీడియాలో ఈ వార్త తెగ చక్కర్లు కొడుతున్నది. ఇదిలావుంటే.. కీర్తిసురేశ్ నటించిన 'రఘు తాత' చిత్రం ఆగస్ట్ 15న విడుదల కానుంది. ఈ సందర్భంగా కీర్తి ఆ సినిమా ప్రమోషన్స్‌లో విరివిగా పాల్గొంటున్నది. ఇదే అదనుగా మీడియావాళ్లు పెళ్లి వార్త గురించి కీర్తిని ప్రశ్నించారు. కీర్తి మాట్లాడుతూ 'నా కెరీర్ గురించి, నా పాత్రల గురించి ఎవరైనా వివరణాత్మకంగా విమర్శలు చేస్తే వాటిని తప్పకుండా స్వీకరిస్తా. ఎందుకంటే విమర్శల వల్ల జాగ్రత్త పడొచ్చు. కొత్త విషయాలు తెలుసుకోవచ్చు. కానీ నా వ్యక్తిగత విషయాల గురించి కామెంట్ చేస్తే మాత్రం అస్సలు పట్టించుకోను. పరిగణనలోకి తీసుకోను కూడా. ఒకవేళ పొరపాటున పట్టించుకుంటే, మీరంతా కలిసి ఆ అబద్ధాన్ని నిజం చేసేస్తారు' అంటూ అందంగా నవ్వేసింది కీర్తిసురేశ్.



## అధ్యక్షా ఆయనకు హాఫ్ నాలెడ్జ్.. మంత్రి కోమటిరెడ్డిపై హరీశ్ రావు ఫైర్

మంత్రి కోమటిరెడ్డి హాఫ్ నాలెడ్జ్‌తో మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. గతంలో డబ్బులిచ్చి టీపీసీసీ తెచ్చుకున్నారని అనలేదా అని ప్రశ్నించారు. బస్సులు సరిపోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. బస్సులు లేని 15 వందల గ్రామాలకు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై సాధారణ చర్చను హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రసంగం ఒక రాజకీయ ప్రసంగంలా ఉందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన బాగాలేదని మాటలు చెబితే సరిపోతుందా? ప్రశ్నించారు. రూ.4.5 లక్షలు లేని జీఎస్‌డీపీని రూ.14 లక్షలకు తీసుకెళ్లింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై సాధారణ చర్చను ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వ పాలన బాగాలేదని ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి కలుగజేసుకుని బీఆర్ఎస్ పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు వచ్చి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 24 గంటల కరెంట్ ఎక్కడిచ్చారో చెప్పాలన్నారు. దీనికి హరీశ్ రావు మంత్రి కోమటిరెడ్డికి కౌంటర్ ఇచ్చారు. కోమటిరెడ్డి హాఫ్ నాలెడ్జ్‌తో మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మహాలక్ష్మీ పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర సన్నాలకు మాత్రమేనని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. తెలంగాణలో 90 శాతం దొడ్డు వడ్లు పండిస్తారని, దొడ్డు రకానికి బోనస్ ఇవ్వాలన్నారు. గృహజ్యోతి పథకంలో ఇబ్బందులున్నాయని, యువ వికా సం పథకంపై బడ్జెట్‌లో అసలు చర్చే లేదన్నారు. చేయూత గురించి ప్రభుత్వం మాటైనా మాట్లాడటం లేదని విమర్శించారు.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



అధికారికంగా ప్రకటన

## అమెరికా అధ్యక్ష అభ్యర్థిగా కమలా హారిస్ పేరు ఖరారు

నవంబర్‌లో జరగబోయే యూఎస్ ప్రెసిడెన్షియల్ ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిగా భారత సంతతికి చెందిన ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ పేరు ఖరారైంది. ఈ మేరకు కమలా హారిస్ ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా స్వయంగా వెల్లడించారు. తన అభ్యర్థిత్వానికి సంబంధించిన దరఖాస్తులపై సంతకం చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఫొటోను పంచుకున్నారు. నవంబర్‌లో తన ప్రజాశక్తితో కూడిన ప్రచారమే గెలుస్తుందని ఈ సందర్భంగా హారిస్ ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఓటు ద్వారా గెలిచేందుకు కృషి చేస్తానని తెలిపారు.కాగా, ఇటీవలే అధ్యక్ష ఎన్నికల నుంచి ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ తప్పుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కమలా హారిస్ పేరు తెరపైకి వచ్చింది. ఆ వెంటనే ఆమెకు అన్ని వర్గాల నుంచి భారీ మద్దతు లభించింది. ఇక మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా దంపతులు సైతం హారిస్‌కు మద్దతు ప్రకటించారు. అమెరికాకు ఆమె అద్భుతమైన అధ్యక్షురాలు అవుతారని ఒబామా ప్రశంసించారు. ఈ మేరకు శుక్రవారం ఒబామా, ఆయన సతీమణి మిషెల్.. హారిస్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఒక వీడియో విడుదల చేశారు. నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో ట్రంప్‌ను ఓడించడానికి చేయగలిగినంత సహాయాన్ని చేస్తామని, ఈ పదవికి ఆమె అర్హురాలని తెలిపారు.

నీకెందుకు సపోర్ట్ చేయాలి..

## వైఎస్ జగన్‌ను నిలదీసిన షర్మిల



వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఏపీలో శాంతి భద్రతలు దిగజారిపోతున్నాయంటూ ఢిల్లీలో వైసీపీ చేపట్టిన ధర్నాకు ఇండియా కూటమి పెద్దల నుంచి విశేష మద్దతు లభించింది. కానీ ఈ ధర్నాకు కాంగ్రెస్ నేతలు దూరంగా ఉన్నారు. దీనిపై కాంగ్రెస్ నాయకులే సమాధానం చెప్పాలంటూ జగన్ ఇటీవల మీడియా ముందు వ్యాఖ్యానించారు. దానిపై స్పందించిన షర్మిల.. ఘాటుగా సమాధానమిచ్చారు. మీ ధర్నాకు సంఘీభావం ఎందుకు ప్రకటించాలని ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ప్రశ్నించారు. పార్టీ ఉనికి కోసం ఢిల్లీలో కపట నాటకం ఆడినందుకా? వ్యక్తిగత హత్యకు రాజకీయ రంగు పులిమినందుకా? ఎందుకు మీ ధర్నాకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలపాలని జగన్‌ను షర్మిల ప్రశ్నించారు. ఐదేళ్లు బీజేపీతో అక్రమ సంబంధం పెట్టుకుని విభజన హక్కులను, ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారని మండిపడ్డారు. ఆఖరికి మణిపూర్ ఘటనపై కూడా నోరెత్తని మీకు ఉన్నట్టుండి అక్కడి పరిస్థితులు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. క్రిస్టియన్ అయ్యి ఉండి.. క్రైస్తువులను ఊచకోతకు గురిచేసినా నోరు మెదపకుండా విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంలో బీజేపీకే మద్దతు ఇచ్చారు కదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ వ్యతిరేకించిన మతతత్వ బీజేపీకే జై కొట్టారు కదా? అని వ్యాఖ్యానించారు. మణిపూర్ ఘటనపై కాంగ్రెస్ దేశవ్యాప్త ఉద్యమం చేస్తుంటే మీ నుంచి సంఘీభావం వచ్చిందా? అని జగన్‌ను షర్మిల ప్రశ్నించారు. మీ నిరసనలో నిజం లేదని, స్వలాభం తప్ప.. రాష్ట్రానికి ప్రయోజనం శూన్యమని తెలిసి కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉందని స్పష్టం చేశారు. సిద్ధం అన్న వాళ్లకు 11 మంది బలం సరిపోలేదా? ఇప్పుడు కలిసి పోరాడుదామని అంటున్నారని మండిపడ్డారు.




## విజయవాడ ఎయిర్‌పోర్టుకు ఎన్టీఆర్ పేరు.. కీలక నిర్ణయం తీసుకున్న బాబు!

ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విజయవాడలోని గన్నవరం ఎయిర్‌పోర్టుకు నందమూరి తారకరామరావు పేరును పెట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ఈ విషయాన్ని పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ వెల్లడించారు. లోక్‌సభలో శుక్రవారం ఓ ప్రశ్నకు సమాధానంగా ఈ విషయాన్ని తెలిపారు.గన్నవరం విమానాశ్రాయానికి ఎన్టీఆర్ పేరు పెట్టడంతో పాటు రాష్ట్రంలోని మరో రెండు ఎయిర్‌పోర్టులకు పేర్లను సూచిస్తూ ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందని మురళీధర్ మొహోల్ వెల్లడించారు. తిరుపతిలోని రేణిగుంట విమానాశ్రయానికి శ్రీవేంకటేశ్వర ఎయిర్‌పోర్టుగా పేరును ప్రతిపాదించింది. అలాగే ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును సూచించిందని తెలిపారు.




## ఏపీకి అదనంగా 30 మంది ఐపీఎస్‌లు


రాష్ట్రానికి అదనపు ఐపీఎస్‌లను కేటాయించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసిన సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ఐపీఎస్‌ల కొరత, ఇతర అంశాలపై వివరించారు. కొత్త జిల్లాల ఏర్పాటు కారణంగా మరింత మంది అధికారుల అవసరముందని విన్నవించారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోం శాఖ అదనంగా 30 మంది IPS అధికారుల్ని కేటాయించింది. దీంతో ప్రస్తుతం 144గా ఉన్న ఐపీఎస్‌లు సంఖ్య 174కి చేరనుంది.

బిర్యానీలో గంజాయి పెట్టి.. భర్తతో స్నేహితురాలిపై

## అత్యాచారం చేయించిన భార్య



గంజాయికి బానిసైన ఓ భార్య దారుణానికి ఒడిగట్టింది. తన స్నేహితురాలికి గంజాయి అలవాటు చేసి.. ఆమెపై భర్తతో అత్యాచారం చేయించింది. అదంతా దగ్గరుండి వీడియో తీసి ఆ తర్వాత బ్లాక్‌మెయిల్‌కు తెగబడింది. ఏపీలోని తిరుపతిలో ఈ దారుణమైన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తిరుపతి జిల్లాకు చెందిన సదాశివం ప్రణవకృష్ణ (35) శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో న్యాయ విద్య చదువుతోంది. ఆమె భర్త కృష్ణ కిశోర్ ఎస్వీయూలో ఎల్ఎల్‌బీ ఫైనల్ ఇయర్ అభ్యసిస్తున్నాడు. కాలేజీ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న ప్రణవకృష్ణ తిరుపతి గ్రామీణ మండలం పుదిపట్లలో ఉంటున్న తన భర్త వద్దకు వెళ్లి వస్తూ ఉంటుంది. అయితే ఇద్దరూ గంజాయి వ్యసనానికి అలవాటు పడ్డారు. ఈ క్రమంలోనే తనతో పాటు చదువుకుంటున్న కర్నూలు జిల్లా కల్లూరు మండలానికి చెందిన ఓ యువతి (22)తో ప్రణవకృష్ణకు పరిచయం ఏర్పడింది. ఇద్దరి మధ్య స్నేహం పెరగడంతో సదరు యువతిని ప్రణవకృష్ణ అప్పుడప్పుడు తన ఇంటికి కూడా తీసుకెళ్లేది. ఇంటికి తీసుకెళ్లిన సమయంలో దంపతులిద్దరూ బిర్యానిలో గంజాయి కలిపి సదరు యువతికి అలవాటు చేశారు. ఆ యువతి మైకంలో ఉన్న సమయంలో తన భర్త కృష్ణ కిశోర్ అత్యాచారం చేశాడు. ఆ తతంగాన్ని ప్రణవకృష్ణ వీడియో తీసింది. అనంతరం ఆ వీడియోలను చూపించి యువతిని బెదిరించారు. ఆమె నుంచి బంగారు ఆభరణాలను తీసుకున్నారు. అంతటితో ఆగకుండా ఆ వీడియోలను యువతి సోదరుడితో పాటు కాబోయే భర్తకు పంపించి డబ్బులు డిమాండ్ చేశారు. భార్యాభర్తల నుంచి వేధింపులు ఎక్కువ కావడంతో సదరు యువతి ఎంఆర్‌పల్లి పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శుక్రవారం నాడు నిందితులిద్దర్నీ అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలోనే కృష్ణకిశోర్, ప్రణవకృష్ణలను ఆయా వర్సిటీల నుంచి సస్పెండ్ చేశారు. కాగా, భార్యాభర్తలు ఇద్దరూ గతంలో ఓ యువతిని మోసం చేసి రూ.5లక్షలు కాజేసినట్లు సమాచారం.




## "తుంబాడ్" దర్శకుడు భారీ సిరీస్ అఫీషియల్ టైటిల్ వచ్చేసింది.!

మన ఇండియన్ సినిమా మూవీ లవర్స్ లో తాము చూసిన కొన్ని ది బెస్ట్ ఇండియన్ సినిమాల లిస్ట్ చెప్పమంటే అందులో ఖచ్చితంగా ఉండే సినిమా పేరు "తుంబాడ్". బాలీవుడ్ దర్శకుడు రాహి అనీల్ బార్వే తెరకెక్కించిన ఈ హారర్ ఫాంటసీ థ్రిల్లర్ చిత్రాన్ని మూవీ లవర్స్ అంతా ఒక అండర్ రేటెడ్ జెమ్ అని పిలుస్తారు. మరి ఇలాంటి సినిమాని అందించిన దర్శకుడు నుంచి వస్తున్నా నెక్స్ట్ ప్రాజెక్ట్ అంటే అందరిలో మరింత ఆసక్తి నెలకొంటుంది. అలా గత కొన్ని రోజులు నుంచి సినీ వర్గాల్లో గట్టిగా తన నెక్స్ట్ ప్రాజెక్ట్ పై బజ్ వినిపిస్తుంది. మరి ఈసారి తాను భారీ తారాగణం సమంత, వామికా గబ్బి, అలీ ఫజల్ లాంటి వారితో ది ఫ్యామిలీ మ్యాన్ సిరీ దర్శకులు రాజ్ అండ్ డీకే లతో క్రేజీ వెబ్ సిరీస్ ని చేస్తున్నట్టుగా రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు ఫైనల్ గా ఈ సిరీస్ పై సాలిడ్ అప్డేట్ తో దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ వారు వచ్చారు. గతకొన్ని రోజుల నుంచి వినిపిస్తున్న ఇంట్రెస్టింగ్ టైటిల్ "రక్త్ బ్రహ్మండ్" అనే పేరుతోనే ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేశారు ఒక కిరీటం దానిపై కారుతున్న రక్తాన్ని ఇందులో చూడొచ్చు.




## రేపే మిస్టర్ బచ్చన్ టీజర్

మన టాలీవుడ్ మోస్ట్ ఎనర్జిటిక్ సీనియర్ హీరో మాస్ మహారాజ రవితేజ హీరోగా యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్స్ హీరోయిన్ గా దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించిన లేటెస్ట్ అవైటెడ్ సినిమానే "మిస్టర్ బచ్చన్". మరి సాలిడ్ బజ్ ఉన్న ఈ చిత్రాన్ని హరీష్ శంకర్ తన మార్క్ లో తెరకెక్కించగా ఇప్పుడు సినిమా రిలీజ్ కి సిద్ధం చేస్తున్నారు. మరి ఈ గ్యాప్ లోనే టీజర్ ట్రీట్ పై కూడా మేకర్స్ అధికారిక క్లారిటీ అందించగా ఇప్పుడు ఈ టీజర్ పై సాలిడ్ అప్డేట్ ఇచ్చేసారు. ఈ టీజర్ ని మేకర్స్ రేపే రిలీజ్ చేస్తున్నట్టుగా అనౌన్స్ చేస్తూ రవితేజ, భాగ్యశ్రీ పై ఇంట్రెస్టింగ్ పోస్టర్ ని రివీల్ చేసి తెలిపారు. మరి ఇందులో ఇద్దరి డ్రెస్సింగ్ వింటేజ్ స్టైల్ లో కనిపిస్తుండగా ఇదిదేదో సాంగ్ కి సంబంధించింది అన్నట్టుగా కనిపిస్తుంది. ఆల్రెడీ బచ్చన్ షో రీల్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే కేజీయఫ్ ఎడిటర్ తో హరీష్ శంకర్ ఈ సినిమా టీజర్ ని కట్ చేయించడం దాని విషయంలో హ్యాపీగా ఉన్నానని చెప్పడం కూడా జరిగింది. మరి రేపు రానున్న ఏ ఈ టీజర్ ఎలా ఉంటుందో చూడాల్సిందే. ఇక ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహించగా ఈ ఆగస్ట్ 15న సినిమా రిలీజ్ కి రాబోతుంది.



## అందాలతో చంపేస్తోందిగా..

హిందీ సినిమా 'ఖేల్ ఖేల్ మే' సినిమాలో 'హౌలీ హౌలీ' సాంగ్ గురువారం విడుదల చేశారు. ఆ కార్యక్రమంలో ప్రగ్యా జైస్వాల్ సెంట్రాఫ్ ఎట్రాక్షన్ అయ్యారు. తెలుగు ప్రేక్షకులు ఒక్క క్షణం షాక్ అయ్యే మూమెంట్ ఇది. తమ కళ్లను తాము నమ్మలేని పరిస్థితి. వరుణ్ తేజ్ 'కంచె' సినిమాలో క్యూట్ క్యూట్ స్మైల్ తో మెస్మరైజ్ చేసిన ప్రగ్యా జైస్వాల్ ను చూసి... ఆ అమ్మాయే ఈ హీరోయినా? అనుకునే రేంజ్ ట్రాన్స్ఫర్మేషన్ కదూ ఇది. హిందీ సినిమా ప్రమోషన్స్ కోసం ఆవిడ ఇలా రెడీ అయ్యారు.ప్రగ్యా జైస్వాల్ నటించిన లేటెస్ట్ హిందీ సినిమా 'ఖేల్ ఖేల్ మే'. అక్షయ్ కుమార్, వాణీ కపూర్ జంటగా నటించారు. ఆ సినిమాలో ఆదిత్య సీల్ కు జంటగా ప్రగ్యా జైస్వాల్ నటించారు. ఆ సినిమాలో 'హౌలీ హౌలీ' పాటను గురువారం విడుదల చేశారు. ఆ కార్యక్రమంలో ప్రగ్యా జైస్వాల్ ఇలా సందడి చేశారు. 'ఖేల్ ఖేల్ మే' సినిమాలో తాప్సీ పన్ను కూడా నటించారు. పంజాబీ గాయకుడు, హీరో అమ్మీ విర్క్ సరసన కథానాయిక పాత్ర చేశారు. గురువారం జరిగిన సాంగ్ లాంచ్ లో ఆవిడ కూడా ఉన్నారు. అయితే... అందరి కళ్లు ప్రగ్యా జైస్వాల్ మీద ఉన్నాయి.